సీఎం జగన్‌కే ప్రజల మద్దతు



కళ్యాణదుర్గం: 21వ వార్డులో జగనన్నే మా నమ్మకం బ్రోచర్ అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్, పార్టీ నాయకులు



రాయదుర్గంటౌన్: 1వ వార్డులోని ఓ ఇంటికి జగనన్న స్టిక్కర్‌ను అతికిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప



ఉరవకొండ: అంబేడ్కర్ నగర్‌లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

- లోకేష్ పాదయాత్రతో రాష్ట్రానికి ఒరిగిందేమీలేదు
- 'జగనన్నే మా భవిష్యత్'లో మంత్రి కేవీ ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధితో.. ప్రజలంతా జగనన్నకే మద్దతు చూపుతున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 21, 22వ వార్డుల్లో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గత టీడీపీ పాలనలో అందిన పథకాలు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందుతున్న పథకాల మధ్య తేడాను వివరించారు. అలాగే సంక్షేమ పథకాలు అమలుపై ఆరా తీశారు. ప్రజా సంక్షేమం కోసం ఇంకా ఏవైనా కొత్తగా పథకాలు తీసుకురావాలా...? లేక ఏవైనా లోపాలు ఉన్నాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలే ఇళ్లకు 'మా నమ్మకం నువ్వే జగనన్న' స్టిక్కర్లను స్వచ్ఛందంగా అతికించుకుంటున్నారని మంత్రి తెలిపారు. ఈ నెల 20 వరకూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. నారా లోకేష్ పాదయాత్రతో రాష్ట్ర ప్రజలకు ఒరిగేందేమీలేదని మంత్రి విమర్శించారు. తమ ఉనికిని కాపాడుకునేందుకు తండ్రీ కొడుకులు నాటకాలు ఆడుతున్నారని ఎద్దేశా చేశారు. లోకేష్ పర్యటనలో స్వయంగా ఓ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తండ్రినే తెలుగు తమ్ముళ్లు కొట్టారంటే ఇక పార్టీ ఎక్కడుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, కౌన్సిలర్ పరమేశ్వరప్ప, సచివాలయ కన్వీనర్ అర్చన, కో ఆప్షన్ సభ్యులు అఫ్జల్, మమత, నాయకులు బిక్కి హరి, వెంకటేశులు, హేమ, షేక్షావలి, జోసెఫ్ కిశోర్, హబీబ్, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మల్లాపురం గ్రామంలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. మండల సచివాలయ కన్వీనర్ ఆంజినేయులు, సర్పంచు నాగరత్నమ్మ, ఎంపీటీసీ లింగమ్మ, వైస్ సర్పంచ్ గోవిందు, సచివాలయ కన్వీనర్లు గోపాల్, పాతన్న, శ్రీనివాసులు, మాలప్ప, నాయకులు సన్నజ్జి, చిరంజీవి, నగేష్, తిమప్ప తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండల కేంద్రంలో శనివారం చేపట్టిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సచివాలయాల కన్వీనర్ సాకే గంగాధర్, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప, ఎంపీటీసీ కుమార్, సచివాలయ కన్వీనర్లు రిజ్వాన్, కిరణ్, నాయకులు బేల్దారి రామకృష్ణ, ఎరికుల ముత్యాలు, సుబ్బరాయుడు, ప్రసాద్, క్రాంతి, మధు, చెన్నకేశవులు, యానిమేటర్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లి, గొంచిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తలారి గోవిందప్ప, మాజీ సర్పంచ్ వెంకటేశులు , మాజీ ఎంపీటీ పోలేపల్లి లోకేష్, హనుమంత్ రెడ్డి, ఋుశ్వర్ రెడ్డి, తిమ్మరాయుడు, తిమ్మారెడ్డి,గోవిందరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, చన్నమల్లి, తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: రాష్ట్ర ప్రజల ఆశీసులు మళ్లీ సీఎం జగనన్నకే ఉంటాయని మండల సచివాలయ కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు అన్నారు. శనివారం మండలంలోని మాకోడికి, మాకోడికి తండా, పర్లచేడు, ముచ్చర్లపల్లి, కనుకూరు గ్రామాల్లో' జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివన్న, మాకోడికి, కనుకూరు సర్పంచ్‌లు సత్యనారాయణ రెడ్డి, వెంకటేశులు ఎంపీటీసీ గీతమ్మ, నాయకులు ముత్యాలు, మంజునాథరెడ్డి, మల్లికార్జున, ఈడిగ కిష్టప్ప, శివప్ప, రామాంజనేయులు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలకేంద్రంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి,, సర్పంచ్ మారుతేశ్వరి, ఎంపీటీసీ గంగమ్మ, డీలర్లు , సచివాలయ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్

రాయదుర్గంటౌన్: ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలకు బంగారు భవిష్యత్ సాధ్యమని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీదే అని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. మనందరి మంచి భవిష్యత్ కోసం మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ను గెలపించుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని 1వ సచివాలయం పరిధిలోని 1, 2 వార్డుల్లో 'జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారి స్పందనను నమోదు చేయించారు. ఇళ్లకు స్టికర్‌ను అతికించారు. ఆమె మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనకు ప్రస్తుతం జగనన్న పాలనకు ఎంతో తేడా ఉందని పథకాలతో మంచి జరిగిన లబ్ధిదారులు చెబుతున్నారన్నారు. గతంలో అనేక హామీలతో చంద్రబాబు మోసం చేశాడన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు భీమనపల్లి దివాకర్, పొరాళ్ల శివకుమార్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని అనేక వార్డుల్లో గృహ సారథులు, కన్వీనర్లు మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు.

బొమ్మనహాళ్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ బడుగు, బలహీన వర్గాలకు తోడుగా నిలిచారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రవి, చంద్ర, వన్నూరుస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఇంటింటికీ వెళ్లి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు.

ఊరూవాడా 'జగనన్నే మా భవిష్యత్'..

ఉరవకొండ: 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ఊరూవాడా జోరుగా సాగుతోంది. రెండో రోజు పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌తో పాటు తలారివీధిలో ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, ఉపసర్పంచ్ వన్నప్ప, పార్టీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబుళేసు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, మాజీ జడ్పీ సభ్యులు తిప్పయ్య ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు సర్వే చేపట్టారు. యజమానికి అనుమతితో ఇంటికి, సెలఫోన్‌కు జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు ఎంఎల్‌ఓ ముందాసు ఓబుళేసు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్: మండలంలోని ఆమిద్యాల, రాకెట్ల, మోపిడి, రాయంపల్లి, చిన్నముస్టూరు, ఇంద్రావతి, రేణుమాకులపల్లి, నెరమెట్ల, వ్యాసాపురం, వెలిగొండ, బూదగవి తదితర గ్రామాల్లో సర్పంచ్ శ్రీరాములు, నాగరాజు, సుజాత, రామాంజనేయులు, రామాంజనేయులు, యోగేందర్‌రెడ్డి, ఉలిగప్ప, రామాంజినేయులు, లక్ష్మీదేవి, లింగన్న ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని చాబాల గ్రామంలో శనివారం జగనన్నే మా భవిష్యత్ నిర్వహించిన కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, చాబాల సర్పంచు మల్లెల జగదీష్, గ్రామ సచివాలయ కన్వీనర్లు రామచంద్ర, ఈశ్వరమ్మ పాల్గొన్నారు. అలాగే మండలంలోని గడేహోతురు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గడేహోతురు సర్పంచు సురేంద్ర, గ్రామ సచివాలయ కన్వీనర్ కె.పార్వతి పాల్గొన్నారు. గూళ్యపాళ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, సర్పంచ్ కురుబ లక్ష్మయ్య, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, నాయకులు నారాయణ, సురేంద్ర, కమలపాడులో సచివాలయ కన్వీనర్ పీడీ మనోహర్, నాయకులు ప్రకాష్‌రెడ్డి, గోపాల్, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

కూడేరు: మండలంలోని పి.నాగిరెడ్డిపల్లికి చెందిన నంది నారాయణకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.14,000 ఆర్థిక సాయం మంజూరైంది. శనివారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అనంతపురంలోని తన స్వగృహంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా నిలుస్తోందని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వైఎస్సార్‌సీపీ నేతలు జితేంద్ర, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

మిరప రైతులకు సన్మానం



రైతు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ: వజ్రకరూరు మండలం గంజికుంట గ్రామానికి చెందిన యువరైతు అమృత్ సాగర్, వాణి దంపతులు ఆదర్శవంతమైన వ్యవసాయ విధానాన్ని కొనసాగించినందుకు శనివారం పొలంలోనే జైకిసాన్ ఫౌండేషన్ సంస్థ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ యువ రైతులు 10 ఎకరాల్లో బొప్పాయి, దానిమ్మ, నేరేడు, అనప, వేరుశనగ, మిరప తదితర పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. 1.50 ఎకరాలో డబ్బిరకం మిర్చి పంట సాగు చేసి 20 క్వింటాళ్ల దిగుబడులు సాధించారన్నారు. అనంతరం రైతు దంపతులను సన్మానించారు.

టీకాలు అందుబాటులో ఉంచుకోండి

ఉరవకొండ: టీకాలు అందుబాటులో ఉంచుకోవాలని వ్యాధి నిరోధక టీకాల పర్యవేక్షణ అధికారి(డీఈఎంఓ) త్యాగరాజు సూచించారు. మండలంలోని రాకెట్ల, కౌకుంట్ల పీహెచ్‌సీలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయా పీహెచ్‌సీల్లో వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణులకు అందించిన ఐరన్ ఫోలిక్ మాత్రలు స్టాక్ నిల్వలను పరిశీలించారు. డీఈఎంఓ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలతో పాటు కుక్క కాటుకు అందించే టీకాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పుల శాతం పెరిగేలా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్‌లు షఫీ, వెంకటరమణ, సీహెచ్ఓ నాగరంగయ్య, సీఓ భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కళ్యాణదుర్గం: మైసూరు సర్వ ధర్మ ఆశ్రమ పీఠాధిపతి శ్యామతమ్మ అమ్మ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బాలవెంకటాపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. డాక్టర్లు విజయలక్ష్మి, ప్రత్యూష పర్యవేక్షణలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు మధుమేహం, రక్తపోటు పరీక్షలు చేపట్టి మందులు అందించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సద్గురు అన్వరానంద బాబా శిష్య బృందం, ఎంపీటీసీ ధనుంజయ పాల్గొన్నారు.

వలంటీర్ల సేవాభావం



బొమ్మనహాళ్: రుద్రయ్యకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ లింగప్ప

బొమ్మనహాళ్/గుమ్మఘట్ట: పింఛన్ల పంపిణీ విషయంలో కొందరు వలంటీర్ల సేవాభావం ప్రశంసలు అందుకుంటోంది. దూర ప్రాంతాలకు వెళ్లి మరీ పింఛన్ అందించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామ సచివాలయంలో వలంటీర్‌గా పనిచేస్తున్న లింగప్ప కర్ణాటక రాష్ట్రం బళ్లారికి వెళ్లి పింఛన్‌దారుడు రుద్రయ్యకు నగదు అందజేశాడు. నేమకల్లు గ్రామానికి చెందిన రుద్రయ్య గత కొద్ది రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ బళ్లారిలోని విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వలంటీర్ వెళ్లి పింఛన్ అందించారు. అలాగే . గుమ్మఘట్ట మండలంలోని గలగల వాసి బళ్లారి బసవరాజు అనారోగ్యంతో 15 రోజులుగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ బసవరాజు 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నూలులు వెళ్లి రూ.2,750 పింఛన్ మొత్తాన్ని లబ్ధిదారునికి అందజేశాడు.



కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బసవరాజుకు నగదు అందిస్తున్న వలంటీర్ బసవరాజు

పెన్నహోబిలంలో పల్లకీ సేవ

ఉరవకొండ రూరల్: మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన కార్యనిర్వహణాధికారి కె. విజయ్‌కుమార్, అర్చకులు పల్లకీ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉంచి మేళతాళాలతో ఆలయం చుట్టూ ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మయూర వాహనంపై జంబుకేశ్వరుడు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన స్వయంభు జంబుకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామి మయూర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు ఉదయం స్వామి వసంతోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం స్వామి సప్తప్రాకారోత్సం, శయనోత్సవ కార్యక్రమాలతో ఉత్సావాలు ముగియనున్నట్లు ఈఓ నరసింహారెడ్డి తెలిపారు.

మలయనూరు చెరువు వేలం రేపు

కుందుర్పి: మండలంలోని మలయనూరు చేపల చెరువు వేలం సోమవారం నిర్వహించనున్నట్లు సర్పంచ్ ఓబన్న శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు గ్రామ సచివాలయం వద్ద వేలం నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న వారు రూ .1000 డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని ఆయన సూచించారు.

వరిగడ్డి దగ్ధం

కణేకల్లు: మండలంలోని మాల్యం సర్పంచు నరసమ్మ తనయు డు తిప్పారెడ్డికి చెందిన వరిగడ్డివాములు అగ్నిప్రమాదంలో కాలిబూడిదయ్యాయి. పశువుల మేత కోసం ఇటీవలే తిప్పారెడ్డి రూ.60 వేలు వెచ్చించి ఆరు ట్రాక్టర్ల వరి గడ్డిని కొనుగోలు చేసి దొడ్డి (ఇంటి ఆవరణ)లో వాములు వేశాడు. ప్రమాదవశాత్తు ఏర్పడిన అగ్నిప్రమాదంలో వరిగడ్డంతా కాలిపోయింది. ఉరవకొండ అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపుచేశారు.

ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులివ్వండి



ఈఓ ధర్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాపు భారతి

రాయదుర్గం: పట్టణంలోని కోట ప్రసన్న వెంకటరమణుడి ఆలయ అభివృద్ధికి అదనంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సతీమణి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్‌పర్సన్ కాపు భారతి శనివారం టీటీడీ ఈఓ ధర్మారెడ్డిని క్యాంపు కార్యాలయంలో శనివారం కలసి వినతి పత్రం అందజేశారు. ఆలయ ప్రహరీ, ఆలయంలో మండపాల నిర్మాణం, ఫ్లోరింగ్ లాంటి పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు. త్వరలో ప్రారంభమయ్యే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో పాటు మీరు కూడా రావాలని ఆమె ఆహ్వానించారు.

ముగిసిన సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



సుగంధ ద్రవ్యాలతో శివపార్వతులకు అభిషేకం చేస్తున్న అర్చకులు

కూడేరు: మండల కేంద్రంలో శివపార్వతుల స్వయంభు జోడు లింగాల సంగమేశ్వరశ్వరుడి బ్రహ్మోత్సవాలు శనివారం వసంతోత్సవంతో దిగ్విజయంగా ముగిశాయి. అర్చకులు, పురోహితులు పార్వతీ పరమేశ్వరుడి ఉత్సవ విగ్రహాలకు సుగంధ ద్రవ్యాలు, నవరంగులు, నవధాన్యాలు, పాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంభోశంకర హర హర మహదేవ అంటూ శివనామస్మరణ మార్మోగింది. తర్వాత ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి ఆలయం నుంచి టీటీడీ కల్యాణ మండపం వరకు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగిస్తూ రంగు నీళ్ల చల్లుకుంటూ వసంతోత్సవ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పోనుగంటి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను జలంతో స్నానం చేయించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. బ్రహ్మోత్సవాలకు సహకరించిన గ్రామస్తులు, పోలీసు సిబ్బంది, భక్తులకు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.బాబు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ జీర్ణోద్ధారణ, సేవా కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు రేపు..

కూడేరు మండల కేంద్రంలోని శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో శాశ్వత హుండీల్లోని కానుకలను ఈ నెల 10న లెక్కించనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.బాబు శనివారం తెలిపారు. కార్యక్రమానికి ఆలయ జీర్ణోద్ధారణ, సేవా కమిటీ సభ్యులు, గ్రామస్తులు సంప్రాదాయ దుస్తుల్లో హాజరు కావాలని ఆయన సూచించారు.

ప్రజారోగ్య పరిరక్షణకు సమష్టి కృషి



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: ప్రజారోగ్యాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హెచ్చరించారు. పట్టణ శివారులోని బళ్లారి రోడ్డు లో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డుకు నిప్పంటుకుని పొగలు కమ్ముకున్న దృశ్యాలను విప్ కాపు శనివారం పరిశీలించారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడే వాయు కాలుష్యాన్ని సత్వరం అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విప్ ఫైర్ వాహనంలో డంపింగ్‌యార్డులోకి వెళ్లారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటాన్ని గుర్తించి, ఫైర్ వాహనాల సంఖ్య మరిన్ని పెంచేలా కృషి చేస్తామన్నారు. ఈ విషయ పై అక్కడి నుంచే అనంతపురం, బళ్లారి, చిత్రదుర్గం జిల్లా కలెక్టర్లు, డీఎఫ్ఓలతో ఫోన్‌లో మాట్లాడారు. కాపు అభ్యర్థనపై వారు సానుకూలంగా స్పందించి వాహన ఏర్పాట్లకు సత్వర చర్యలు చేపట్టారు. దీంతో రాయదుర్గం, కళ్యాణదుర్గంతో పాటు కర్ణాటక రాష్ట్రం మొలకాల్మూరు నుంచి మూడు ఫైర్ వాహనాలు మంటల ప్రదేశానికి చేరుకోగా, ఉరవకొండ నుంచి రాత్రికి మరో వాహనం రప్పించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం విప్ విలేకరులతో మాట్లాడారు.. ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని గుర్తుచేశారు. డంపింగ్ యార్డులో మంటలు చెలరేగడం విచారకమన్నారు. ఇక మీదట అలా జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విప్ నేరుగా సహాయక చర్యల్లోకి దిగడం చూసి శాంతినగర్ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఆయనకు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో క్లాస్–1 కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ భీమునిపల్లి దివాకర్, ఇతర అధికార సిబ్బంది పాల్గొన్నారు.

మక్కా మసీదులో ఇఫ్తార్ విందు



విందులో పాల్గొన్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఓబుళాచారి రోడ్డు వద్ద ఉన్న మక్కా మసీదులో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహించారు. క్వాలిటీ ఫుట్‌వేర్ మొహమ్మద్ రఫీక్, ఫరూక్, ప్రగతి ఫుట్‌వేర్ వలి, బాషా ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉపవాస దీక్ష విరమించి మగ్రిబ్ నమాజ్ అనంతరం దాదాపు వెయ్యిమంది ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ ముఫ్తీనూర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ ఇవ్వడం ఎంతో పుణ్యఫలమన్నారు.

పోషకాహారంతో రక్తహీనతకు చెక్

శెట్టూరు: పోషకాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని డాక్టర్ వేణుకార్తికేయ అన్నారు. శనివారం మండలంలోని చిన్నంపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ పిల్లలు, గర్భిణులు, బాలింతల సంఖ్య తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి క్రమం తప్పకుండా రావాలని వారికి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందజేస్తున్న పోషకారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలు లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లీలావతి, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ఎంఎల్‌హెచ్‌పీ శిరీష, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు

అంబులెన్స్ డ్రైవర్లను హెచ్చరించిన ఎంవీఐ

రాయదుర్గం/టౌన్: అంబులెన్స్ డ్రైవర్లు ఆస్పత్రి వద్ద రోగులను తరలించే విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్న నేపథ్యంలో శనివారం ఇన్‌చార్జ్ మోటార్ వెహికల్ ఇన్‌చార్జ్, జిల్లా స్క్వాడ్ అధికారి అతికానాజ్ హెచ్చరించారు. క్రమ పద్ధతిలో కాకుండా పోటీ పడి గొడవలకు దిగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై ఆమె పై విధంగా స్పందించారు. అంబులెన్స్ యజమానులు పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్యాసింజర్ ఆటోలు అధిక లోడుతో వెళితే చట్టపరమైన చర్యలు తీసుకుని వాహనాలను సీజ్ చేస్తామని ఆమె హెచ్చరించారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఆటోడ్రైవర్లతో మాట్లాడారు.

అంజన్నకు అభిషేకం



అలంకరణలో అంజన్న

బొమ్మనహాళ్: నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలకరించారు. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్‌స్వామి, సంతోష్ కుమార్‌స్వామి ఆధ్వర్యంలో పురోహితులు వేకువజాము నుంచే స్వామికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, విశేష వెండి తమలపాకు అలంకరణ, అర్చనలు, అభిషేకాలు చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

హనుమద్ వాహనంపై ఊరేగిన వేంకటేశ్వరుడు



హనుమద్ వాహనంపై జనార్దన వేంకటేశ్వరస్వామి

వజ్రకరూరు: మండల కేంద్రంలో జనార్ధన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం హనుమద్ వాహన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామికి విశేష పూజలు, అర్చనలు, మహామంగళహారతి చేపట్టారు. అలాగే సుదర్శన చక్రపూజ, నిత్యహోమం, విష్ణు సహస్ర నామా పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి హనుమద్ వాహనం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఈఓ అంగదాలక్రిష్ణయ్య, అర్చకుడు నరసింహామూర్తి, భక్తులు పాల్గొ న్నారు. ఆదివారం స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఈఓ తెలిపారు.

ఘనంగా రన్ ఫర్ జీసెస్



రన్ ఫర్ జీసస్ నిర్వహిస్తున్న క్రైస్తవులు

కళ్యాణదుర్గం: స్థానిక సీఅండ్‌ఐజీఎం చర్చి ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ హరి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీస్తు గీతాలు ఆలపిస్తూ, బైబిల్ వాక్యాలను బోధిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో పాస్టర్లు చల్లాకిశోర్, బిషప్ జాన్సన్ బాబు, ఐజయ్య, డీఎస్ పాల్, బసవరాజు, జోసెఫ్ కిశోర్, జేమ్స్ పాల్ నాయక్, జాన్‌బాబు, రోజ్లీ రాజేష్, సునీల్, రవికుమార్, రాజ్‌కుమార్, ఆర్థర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ-షేక్షానుపల్లి రోడ్డుకు మోక్షం



సైడ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ఉరవకొండ: మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి కృషి ఫలితంగా ఉరవకొండ నుంచి లత్తవరం మీదుగా షేక్షానుపల్లి వరకూ బీటీ రోడ్డు నిర్మాణానికి మోక్షం కలిగిందని ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్డషేక్షావలి అన్నారు. రూ.4.28 కోట్ల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా స్థానిక రిక్రియేషన్ క్లబ్ నుంచి ప్రారంభమైన సైడ్‌వాల్, డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం ప్రజాప్రతినిధులు పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్, నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, పచ్చిరవి, చిన్న భీమా, సలీం పాల్గొన్నారు.